వీధి గేటు దగ్గర కనపడిన పులి విస్తరాకు ముక్క ఎగిరిపోకుండా చేతికర్రతో తొక్కిపట్టి, చేటలో ఎత్తిన తుక్కు పారెయ్యడానికి వస్తున్న పక్కింటి పనిమనిషి పైడితల్లిని నిలబెట్టేశాడు రంగయ్య. "ఏమే! మీ ఇంట్లో అంటవిస్తళ్ళు మాపైపుకి రాకుండా కాస్త జాగ్రత్త పడండి



అని మీ అయ్యగారికి కబురుచేస్తే మాఇంట్లో గాజుప్లేట్లే తప్ప దేనికీ విస్తరాకులు వాడం అని మరి నోరెత్తకుండా నీచేతే కబురంపించాడే అతగాడు-మరి ఈ విస్తరంట ఎక్కణ్ణుంచి వచ్చిందంట?"

రంగయ్య తెల్లారుఝామునే బయల్దేరి అలా తిరిగి ఇంటికి వచ్చేసరికి ఏ ఆరు గంటలో అవుతుంది. ఆసరికి పాలపొట్లాలూ, దినపత్రిక మడతా లోపలివైపు పడి ఉంటయి. వాటితోపాటు తినిపారే ేసిన విస్తరాకు ముక్క అప్పుడప్పుడు దర్శన మివ్వడం రంగయ్య భరించలేని దృశ్యం. వాళ్ళింట్లోకూడా ేస్టలు సామాను తప్ప మచ్చుకైనా మరొకటి వాడరు. పోనీ రెండోవైపు ఇంటినుంచి వచ్చిందేమో అనుకుంటే రంగయ్యదే ఆ వీధి చిట్టచివరి ఇల్లు. ఏముంది, తినే ేస ఏమేడ మీది కిటికీలోంచో వి ేసరేస్తారు. అదెవరింట్లో పడితే మనకేం! మన ఇంటి పిల్లల్ని ఎదురింటి కాలువ ఒడ్డున దొడ్డికి కూచోపెట్టే దొడ్డ జాతి మనది. ఇంతగా ేసవిక్ సెన్స్ మనవాళ్ళలో పెరిగిపోయాక ఇక ఈ ఎంగిలి కానుక పక్కింటి వారిదే అని చెప్పడానికి కర్రకింద తొక్కిపెట్టిన సాక్షయం చాలదా! అందుకే పైడితల్లిని రెడ్‌హేండెడ్‌గా పట్టుకున్నానని భ్రమించాడు రంగయ్య. కాని దాని జవాబు విని నిలువుగుడ్లు పడిపోయాయి అతనికి.

చదవడం, రాయడం రాకపోవడం చేత ఏమాత్రం నష్టపోని రాజకీయవాదులకి రాణి అనదగ్గది పైడితల్లి. చేస్తున్నది పాచివని అయినా అది ఎరగని భోగట్టా లేదు, చూడని ేసనిమా లేదు. విని గుర్తుంచుకోని కథ అంటూ లేదు.

"నూడండి, బాబుగోరూ! అచ్చరం ముక్కరాని పిచ్చిముండ ఇదేటి సెపుతుందని తీ ేస పారెయ్యమాక, ేసన్న ఇనయం ఇసారించండి. నా ేసన్నతనంలోనే ఇన్నాను, మునసబుగోరు సెబుతూంటే. కా ేస మొజిలీ కతలో ఏటో అంటారు ఆటిని. ఆట్లో 'సేవ నవ్విన కత' నాకలా గుండెకాయకి పట్టిపోనాది. నదుంకున్నోరు. తమరికి ఎరికే. అదో పాలి యాదికి తెచ్చుకున్నారా, ఇనయం అర్థమయిపోతాది. ఒస్తా-తమతో కూకుడుంటే ఆయమ్మ లెగి ేస ఎంట పెట్టదా!"

అంటూ తుక్కుచేటని చంకపెట్టుకుని పక్కింట్లోకి తప్పుకుంది. దీని దుంపతెగ, నవాలుకి నవాలా జవాబు! ఎంగిలాకు ఎక్కణ్ణుంచి వచ్చిందో తెలుసుకోడానికి 'చేవ నవ్విన కథ' చదివి తీరాలా! అలాంటి అమూల్యమైన సలహా పారే ేసందా ఓ అంట్లు తోముకునే పాచిమనిషి!

"ఏమిటి నిలువు గుడ్లేసుకుని ఆగేటు దగ్గరే పాతుకుపోయారు? మార్నింగ్ వాక్ మత్తు ఇంకా వదల్లేదా ఏం?"

రత్తమ్మ కేకతో గాని రంగయ్య మళ్ళీ ప్రజల్లో పడలేదు. ఆవిడ కళ్ళపడకుండానే

కళ్ళజోడు

అవసరాల రామకృష్ణారావు



ఎంగిలాకుని నెమ్మదిగా చేతికర్రతో బయటికి నెట్టేశాడు. 'లవ్ దై నైబర్స్' అనే బైబిల్ వాక్యాన్ని కలలో అయినా ఖండించగల కచ్చితమైన మనిషి రత్తమ్మ. 'తిన్నది అరక్కకూ ిసన తప్పుడు కూత తప్ప అంతకన్న జరగని మాట ప్రపంచంలో ఉంటుందా! వెధవలు, మనకంటె ఎక్కువ ఉంటే మనల్ని పురుగుల్లా చూస్తారు. తక్కువ ఉంటే మనల్ని చూ ిస అనూయ పడి చస్తారు. వాళ్ళ మొహం చూస్తేనే మండిపోతుందే, అలాంటిది పొరుగువారిని ఏం చూ ిస ప్రేమించగలం?' అనే థీరీ ఆవిడది. ఇక ఈ ఎంగిలాకు గనక కంటపడిందా, ఆ పక్క పక్క ఇళ్ళలో ఆ పూట ఇక మంటలే తప్ప వంటలు ఉండవు.

"ఈ పురుడు పుణ్యాలు ఈ పెద్దవయసులో నేను దేవలేనని ఎంత మొత్తుకున్నా విన్నారా! తల్లిలేని పిల్లని కోడలుగా తెచ్చుకునేదాకా మీ పట్టు వదల్లేదు. అబ్బాయి ఎంత ఇష్టపడితే మాత్రం, చివరంటా సాగగలమో లేదో పెద్దాళ్ళం మనం చూసుకోవద్దూ! ఇప్పు డా ిసమరాణికి మేడమీదకి అన్నీ అందించలేక నా కీళ్ళు కీచుకీచు మంటున్నాయి. పోనీ ఇదేమైనా నూతిగిలక గనకనా ఓ నూనిచుక్క వేసుకోడానికి! కాస్త మర్దనా చెయ్యవే అంటే ఆ మంగమ్మముండ అసలు పనికే ఎగనామం పెడుతోంది. ఎంతచే ిసనా అత్తగారికి మంచిమాట దక్కి చావదుకదా! వాళ్ళ మేనత్త ఉందికదా, తీసుకెళ్ళి పురుడుపో ిస పంపమని ఇవాళే రా ిస పడెయ్యండి. అంత్య నిష్ఠురం కన్న ఆదినిష్ఠురం మేలు!"

చెప్పులు విడిచి, చేతికర్రా, కళ్ళజోడూ వాటి స్థానాల్లో పెట్టి, పై కండువా, చొక్కా తీ సే ిస, స్నానాల గదిలో కూచుని చెంబుతో నీళ్ళు తీసుకుని అలా తలపై దిమ్మరించుకుంటూనే ఉన్నాడు రంగయ్య. రత్తమ్మ దండకం అలా స్మరించుకుంటూనే ఉన్నాడు.

ఇంకొకరు మనం చెప్పింది ఎట్టి పరి ిస్థితుల్లోనూ వినరు గనుక వారి నలా బతకనిచ్చి, మనకి కావల ిసంది మనం చల్లగా చేసుకుపోవడమే జ్ఞాన లక్షణం అని కొంద రంటారు. అన్నగారి పాదుకలు తలమీద పెట్టుకుని రాజ్యవిహీనుడు అయాడు ఒక తమ్ముడు. అమ్మగారి చిన్నకొడుకు పాదుకలు అందించి రాజాధ్యక్షు డయాడు ఒక ఘటికుడు. వీ రిద్దరిలో ఎవరు నిజమైన జ్ఞాని? దేశ చరిత్ర చవిచూ ిస ఎవరికి వారు నిర్ణయించుకోవల ిసందే. 'జ్ఞాన మొసగరాదా!' అని త్యాగరాజులా సంగతులు వేస్తూ కూచుని పాడడానికి ఇప్పుడు సమయం ఎక్కడిది, సహనం ఎవ్వరికుంది! పిల్లల్ని కని వారిని పెంచి పెద్దచే ిసన భార్యామణికి ఇంటి బాధ్యత అప్పచెప్పి వారి కేరాఫ్‌లో బతుకుతారు, సాధారణంగా జ్ఞానులైన భర్తలు. భార్య అనేది వడ్డీలకే ఇస్తుందో, చీటీలే కడుతుందో-జీతం తెచ్చి చేతిలో పెడితే, ఇల్లు నడిపే దక్షతగలదే అయితే, మంత్రీ కేష్‌తో సరిపుచ్చుతే అంతకన్న 'కాష్యేమ మంత్రీ' ఎక్కడుంది! అలాంటి అదృష్టవంతుల జాబితాలో తనూ ఒకడని ఇన్నాళ్ళూ భావించాడు రంగయ్య. తన నర్వీనూ, ప్రమోషన్లూ, ఇంక్రిమెంట్లూ—ఇంకా చెప్పాలంటే పైకి కదలడాలూ, పైన దొరకడాలూ, పైపైన దొరలడాలూ-ఇలా తన జీవితం ఓ విధంగా తనదిగానే నడిచింది. ఇప్పుడు అలాంటి వన్నీ ఆటకట్టి, ఇక రమించలేవు-చాలని ప్రభుత్వం తీర్పుచెప్పి, తను ఉద్యోగంలోంచి విరమించాక, ఇప్పుడిప్పుడు...

ఇప్పుడిప్పుడే తెర తొలుగుతోంది. అది తన పెళ్ళినాడు రత్తమ్మకీ తనకీ అడ్డంగా పట్టుకున్న తెర కాదు. ఎక్కణ్ణుంచో తను ఆమోదముద్ర వేయడం కాదు. రిటైరై ఇంటిపట్టున

ఉండి గమనిస్తూంటే 'కేరాఫ్' అనే తెర తొలగి స్వయంగా చూస్తుంటే ఎన్నో చిత్రాలు కనిపిస్తున్నాయి. కంటికి పొర ఏర్పడవచ్చును గాని వయసుతోపాటు మనసు అనేది మరింత పొరలు విడుతుంది కదా!

చిన్న చిన్న విషయాల్లో పెళ్ళాం లాంటిది ఎంతెంత పెద్ద నాటకం ఆడగలదో తన ఆఖరి కొడుకు వాసు పెళ్ళి సందర్భంలో బయటపడి ముక్కుమీద వేలేసుకున్నాడు, మొదటిసారి రంగయ్య. ఎక్కడో బీహారు నుంచి వందలకి వందలు రైలుకి పోసి మేనల్లుడి పెళ్ళికని వచ్చింది, తమ ఆరుగురి అన్నదమ్ముల్లో ఒక్కగానొక్క ఆడపడుచు. ఏ రెండొందలు పెట్టి కొందో కుక్కరు ఒకటి కానుకగా చదివించింది. రైలుకి దిగబెట్టడానికి తను వెళ్ళినప్పుడు చెల్లెలి ముఖంమీదే అనెయ్యడం కాక 'పాపం, వదిన మనసు ఎంత ఉగ్గబెట్టుకుని ఇచ్చిందో ఈ నూలు చీర- ఎప్పుడైనా వనిమనిషికి ఇవ్వడానికి ఉంటుంది. దాచుకోమను' అంటూ రైలు కదులుతూండగా తన ముఖంమీద విసిరేసింది. ఆ చీర రత్తమ్మ చేతిలో పెట్టకుండా దాచి, 'ఏమే, మానుబ్బికి పసుపూ కుంకంకింద ఏం ఇచ్చావ్?' అని ఆరా తీశాడు తెగించి. ఎప్పుడూ ఇలాంటి విషయాల్లో జోక్యం కలగజేసుకోని తన మొగుడు ఇలా అడిగితే రైలు దగ్గిర ఆ దొంగపీనుగ ఏదో అంటించి ఉంటుందని వసికట్టి రక్కున ప్లేటు ఫిరాయించేసింది రత్తమ్మ. 'అతనేమో పెద్ద ఇంజనీరు. మీ రేమో రిటైరయిన హెడ్ గుమస్తా. అతని భార్యకి వెర్రిగాని మనమేం ఇవ్వగలం! కొండంత దేవుడికి కొండంత పత్రి పెట్టగలమా! అలాగని ఇన్నాళ్ళకి ఆడపడుచు గడపతొక్కితే కలిగింది పెట్టకపోతే మనకి ఇహపరా లుంటాయా ? వెయ్యి రూపాయల పట్టుచీర తెప్పించాను. ఫారిన్ పోలియెస్టర్ పెడదామని చూశాను. ఇలాంటివి కట్టి కట్టి, విసుగెత్తిపోయిందట మీ చెల్లెమ్మకి. నే నెంత వాదించినా వినకుండా, ఇలాంటివి అక్కడ దొరకవంటూ ఓ వెంకటగిరి నేతచీర తీసుకుందండోయ్! పోన్లే ఆ పిల్లకి ఏది నచ్చితే అదే మనకి శుభం అనుకుని బొట్టుపెట్టి చేతిలో పెట్టేను. వెర్రిపిల్ల ఎంత ముచ్చటపడిపోయిందో!'

ఆ సంఘటన జరిగిన నాటినుంచి పెళ్ళాం ద్వారా తెలుసుకున్న విషయాల్ని యథాతథంగా తీసుకోవడానికి అంతో ఇంతో జంకుతూవచ్చాడు రంగయ్య. సరిదిద్దలేనప్పుడు తెలుసుకొని మాత్రం ఇప్పుడేం లాభం, సుఖాన ఉన్న ప్రాణాన్ని కష్టాన పెట్టుకోవడం కాక!

ఉన్నవి చాలక ఈ పైడితల్లి 'చేప నవ్విన కథ' అనే మరో జటిల సమస్యని వెదజల్లి వెళ్ళింది. ఎక్కడ విందో, మరి ఎలా గుర్తుంచుకుందో! రెండ్రోజులపాటు పాత గ్రంథాలయాలు దులిపితే గాని ఆ తొలి తెలుగు సీరియల్ కథకుడు మధిర సుబ్బన్న దీక్షితుల మనసు బయటపడలేదు. వన్నెండు భాగాల ఆ ఉద్గ్రంథమాల పరిశీలిస్తే తప్ప ఆ 'చేప నవ్విన కథ' తెలిసిరాలేదు. ఆ కథ ఇంచుమించు ఇలా ఉంటుంది:

ఓ రాజుగారికి పాపం బహు పత్నీవ్రతం ఉండేదట. అంతఃపురంలోకి పోతుటీగ జొరబడకుండా జనానాని మార్చి కట్టుదిట్టంలో ఉంచడానికి గట్టి ప్రయత్నమే చేసేవాడు ఆ రాజు. ఇటు ఆడా, అటు మగా అయితే ఏదైనా తప్పు పనికి దారితీసే అవకాశం ఉంది గనక వందమంది రాణుల దగ్గిరా ఒక్కొక్కరు చొప్పున కొజ్జాలను భటులుగా నియమించడానికి ఏర్పాటు చేశాడు. తన వందమంది సుందరీమణులూ ఎంతో శీలవంతులని రాజు నిశ్చంతగా ఉండేవాడు.

ఇలా ఉండగా ఆ రాజుగారి సభలోకి ఓ జాలరి ఓనాడు ఓ పంచరంగుల చేపను పట్టి తెచ్చి కానుకగా అర్పించాడు. ఆ చేపని చూసిన రాజు ఎంతో మెచ్చుకొని ఎన్నో కానుకలు ఇస్తూ 'ఇలాంటి వింత చేపని ఇదివరకు ఎరగం గాని, జాలరీ, ఇంతకీ ఇది ఆడదా, మగదా?' అనే ప్రశ్న వేశాడు.

కొన ప్రాణంతో ఉన్న ఆ చేప ఆ ప్రశ్న వింది. అది వింటూనే అది పకపక నవ్వింది. అలా నవ్వుతూనే గిలగిల కొట్టుకుని ప్రాణాలు విడిచిందట.

చేప ఎందుకు నవ్వింది? చెప్పగలిగినవాడికి అర్ధ రాజ్యమిస్తా నన్నారు రాజుగారు. అర్ధ రాజ్యం మాట దేవుడెరుగు గాని అయిదొందల పేజీల న స్పెన్స్ పోషించి ఆఖరి పేజీలో నిజం బయటపెట్టేస్తారు తెలుగు కానన్ డయిల్‌గారు. ఇంకో తమాషా ఏమిటంటే అది రాజుగారితో చెప్పడానికి వీలులేని నిజం. ఏ అపకారమూ తలపెట్టనని రాజుగారి వద్ద ముందుగానే హామీ పొందిన మీదటనే నిజం బయటపెట్టబడుతుంది. ఇంతకీ ఆ రాణివాసంలో ఉన్న భటులు కొజ్జాలు కారట. ఆ వేషంలో ఉన్న పూర్ణ పురుషులు. ఆ రాణుల ప్రియులు.

'నీ అంతఃపురంలో ఏ జాతి కావలా ఉందో తెలుసుకోలేనంత గుడ్డి రాజువి నువ్వు. ఇంకో క్షణంలో చచ్చే చేపని' నేను ఆడదయితే నీకేం, మగయితే నీకేం?' అనేది చేప నవ్వులోని అంతరార్థం!

'హమ్మ, ఈ పైడితల్లిముండ ఎంత దెబ్బ తీసిందీ!' అని భుజం తడుముకుని నిజం తెలుసుకున్నాడు రంగయ్య. మర్నాడు నిరూపణకోసం గేటు దాటినట్టే దాటి, మల్లెపొద దగ్గిర దాక్కున్నాడు. సమయానికి విస్తరాకు ముక్క పడనేపడింది! ఎక్కణ్ణుంచి? తన ఇంటి మేడమీది గదిలోంచే! ఎంగిలి అయితే అయిందని పట్టుకుని వాసన చూశాడు. సాంబారూ, కొబ్బరి పచ్చడీ, ఇడ్లీ ముక్కలూ!

'మీ రిలా వెడతారా, ఆ రోలు దగ్గిర దెయ్యంలా కూచుంటాను. ఏ మినపట్టో, పెసరట్టో కాల్చి పైకి పంపలేక నా దుంపతెగిపోతోంది. ఇవికాక రెండు పేకెట్ల పాలు. రేప్పొద్దున్న కోడలికి ఏదైనా వస్తే నన్నే అంటారు గాని మిమ్మల్ని అనరు కదా!'

రత్తమ్మ ఇన్నాళ్ళూ ఏం చెబితే అది నమ్ముతూవచ్చాడు. లోకంలో ఇలాంటి గుడ్డి పీనుగల గుంపు ఎంతగా పెరిగి ఉందో మరి! పాపం, కడుపుతో ఉన్న పిల్ల. ఏవైనా తినాలనుంటుంది. పొద్దుటిపూట మరీ ఆకలేస్తుంది. ఇలాంటప్పుడు కడుపు తడిమి పెట్టడానికి కన్నతల్లి లేనేలేదు. ఉన్న అత్తగారు మేకవన్నె పెద్ద పులి. కట్టుకున్న మొగాడు తల్లి నోటికి జడిసి ఏ నందునో ఫలహారపు పొట్లాలు అందించక ఏ గంగలో దూకుతాడు! ఎంత



ఆకలున్న కోడలయినా ఫలహారంతోపాటు విస్తరాకు ముక్క కూడా మింగలేదు కదా! అవి గిరవాటెయ్యక మార్గాంతరం లేదే!

సంగతి తెలిశాక రంగయ్య ఆగలేకపోయాడు. ఇప్పటికైనా పెళ్ళాన్ని ఎదిరించే దమ్ములు అతనికి లేవు. దొడ్డిదారినే ఆశ్రయించాడు. ఆ మేనత్త దగ్గిర్నుంచి ఉత్తరం వచ్చిందని నాటకమాడాడు. తనే డబ్బిచ్చి కోడల్ని రైలెక్కించాడు. 'ఇలాంటి దొంగ బతుకు ఇక బతక్కు అక్కడికే ట్రాన్స్ఫర్ చేయించుకొని హాయిగా, దర్జాగా ఉండండి' అని సలహా ఇచ్చాడు దిగబెట్టడానికి వెడుతున్న కొడుకుని సాగనంపుతూ. వచ్చేస్తూ దార్లో పైడితల్లి ఎదురైతే ఇరవై రూపాయల నోటు చేతిలో నొక్కి 'దీన్తో ఎంత పెద్ద చేప వస్తే అది కొనుక్కో- నవ్వుతూ కొరుక్కో' అన్నాడు. ★